క్లుప్తంగా

గూగూడు అభివృద్ధికి చర్యలు



గూగూడు ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల: గూగూడు కుళ్లాయిస్వామి ఆలయాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గూగూడు కుళ్లాయిస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద రోడ్డు విస్తరణ, అన్నదాన సత్రం, కల్యాణ మండపం, భక్తుల స్నానపు కొలను, కల్యాణకట్ట, వాహన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కుళ్లాయిస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న కూతలేరు వంతెన పనులు పరిశీలించారు. వంతెన పనులు పూర్తి చేసి తొందర్లోనే ప్రారంభిస్తామన్నారు. తర్వాత మండల కేంద్రంలో భూజనని ఫెడ్ రైతు ఉత్పత్తి కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఫర్టిలైజర్ షాపును ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సర్పంచులు మన్నీల సుప్రియ, రమణ కుమారి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, ఎంపీటీసీ రాజారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, ఈఓ శోభ పాల్గొన్నారు.

కరువుపై నిర్లక్ష్యం తగదు

తాడిపత్రిటౌన్: జిల్లాలో కరువుపై నిర్లక్ష్యం తగదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలన్నారు. రోజు వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. అనంతరం ఎంపీడీఓ రంగారావుకు వినతి పత్రం అందజేశారు. నాయకులు నారాయణరెడ్డి, రామాంజనేయులు, నాగరంగయ్య, నరసింహారెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఆర్చరీలో ప్రతిభ



ప్రతిభచాటిన విద్యార్థులు

శింగనమల: బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులో శనివారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఆర్చరీ జిల్లా స్థాయి పోటీల్లో శింగనమల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, పీడీ నందనకుమార్ తెలిపారు. అండర్–14 కాంపౌండ్ రౌండ్‌లో బి. కార్తీక్, అండర్–14 రికర్ బాయ్స్‌లో కే.గోవర్ధన్ రెడ్డి, బాలికల విభాగంలో డీ.నిహారిక, హాసిని, సాయిశ్రీ, సుస్మిత, అండర్–17లో జాహ్నవి, రికర్ బాయ్స్‌లో బి.ఆశోక్, ఇండియన్ బాయ్స్‌లో యోగేంద్ర ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను హెచ్ఎం, పీడీతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.


వాటర్ ప్లాంట్ ప్రారంభం



మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్

గార్లదిన్నె: స్థానిక మోడల్ స్కూల్లో శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ వాటర్ ప్లాంటు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య ఉన్నట్లు సాహితీ గగన్ మహల్ సంస్థ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన సమస్యను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఈఓ మఠం వెంకటరావు తెలపడంతో వాటర్ ప్లాంటుకు అంగీకరించారన్నారు. ఈమేరకు 500 లీటర్ల ఆరో ప్లాంట్లు ఏర్పాటు చేశారన్నారు. సాహితీ గగన్ మహల్ సంస్థ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పాతకొత్తచెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మజ్జిగ మల్లికార్జున, వైస్ సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ వెంకటరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ సుంకిరెడ్డి, జెడ్పీటీసీ కదిరప్ప, మండల కన్వీనర్ మోహన్‌రావు, పోలింగ్ బూత్ కన్వీనర్ మోహన్‌రావు, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జగనన్న ధ్యేయం

• ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై. వెంకటరామిరెడ్డి



తాడిపత్రిటౌన్: పప్పుశనగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



గుంతకల్లు రూరల్: రైతులకు పప్పుశనగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

తాడిపత్రిటౌన్: రైతన్నల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. చిన్న పొలమడ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో శనివారం పప్పుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎంతో మేలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో విత్తన పంపిణీ అంటే రైతులు ఎంతో శ్రమ పడేవారరన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఆర్బీకేలతో గ్రామాల్లోనే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 1100 మంది రైతులకు దాదాపు 2 వేల క్వింటాళ్ల పప్పుశనగ విత్తనాలు అందజేస్తున్నామని ఏడీఏ చెంగలరాయుడు, ఏఓ మహితాకిరణ్ తెలిపారు. ఒక్కో రైతుకు ఎకరాకు 40కేజీల(రెండు బ్యాగులు) ప్రకారం 5 ఎకరాల వరకు విత్తనాలు అందజేస్తామన్నారు. సకలంలో వర్షాలు రాకపోవడంతో ఈ ఏడాది రైతులు ఎక్కువగా పప్పుశనగ సాగుకు మొగ్గు చూపుతున్నారని అధికారులు ఆయనకు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కురుబ రమణమ్మ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి

గుంతకల్లు రూరల్: రైతన్నలు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కసాపురం గ్రామంలో ఆయన పప్పుశనగ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతు శ్రేయస్సుకోసం అహర్నిశలు పాటుపడుతోందని గుర్తు చేశారు. ఉన్న ఊరిలోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేస్తూ రైతులకు మండల కేంద్రాల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా చేసిందన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా గుంతకల్లు మండలంలోని చెరువులన్నింటినీ కృష్ణా జలాలతో నింపి రైతుల నీటి కష్టాలను దూరం చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పప్పుశనగ అందిస్తామని తెలిపారు. అన్నదాతల కోసం ఇంత చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరూ గుర్తించుకొని ఆయనకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ కే.స్వాతి, గ్రామ సర్పంచ్ రాయల్ అనిత, ఎంపీటీసీ జ్యోతి, ఆర్బీకే చైర్మన్ బెస్త మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గుత్తి మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే వైవీఆర్ ఏఓ ముస్తాక్ అహ్మద్‌తో కలిసి రైతులకు పప్పుశనగ పంపిణీ చేశారు.

శౌర్య జాగరణ యాత్రకు ఘన స్వాగతం



యాత్రకు స్వాగతం పలుకుతున్న వీహెచ్‌పీ నాయకులు

తాడిపత్రి అర్బన్: విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్య జాగరణ యాత్ర, ఆంజనేయస్వామి రథయాత్రకు పట్టణంలో శనివారం ఘనస్వాగతం పలికారు. పట్టణంలోని హనుమాన్ జంక్షన్ వద్దకు చేరుకున్న యాత్రకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాత్ర మెయిన్‌బజార్ మీదుగా నంద్యాల రోడ్డు, సిబి రోడ్డు, యల్లనూరు రోడ్డు మీదుగా సంజీవనగర్‌లోని గాయత్రీదేవి ఆలయం వద్దకు చేరుకుంది. స్థానిక వీహెచ్‌పీ నాయకులు హనుమంతరెడ్డి, సాంబశివారెడ్డి మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాత్ర చేపట్టామన్నారు.

ప్రయాణికులకు ఆర్టీసీ గిఫ్ట్ స్కీం

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి–ధర్మవరం రూటు వెళ్లే పల్లె వెలుగు సర్వీసుల్లో గిఫ్ట్ స్కీంను అమలు చేస్తున్నట్లు డీఎం జిఎల్.శంకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు బస్సు దిగి వెళ్లేటప్పుడు వారి టిక్కెట్ల వెనుక ప్రయాణికుల పేరు, ఊరు, ఫోన్ నంబరు రాసి బస్సులోని డ్రైవర్ సీటు వెనుక భాగంలో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్సులో వేయాలని పేర్కొన్నారు. వీటిని ప్రతి నెలా 30,31వ తేదీల్లో ప్రయాణికుల సమక్షంలో లాటరీ తీసి ముగ్గురికి బహుమతులు అందిస్తామని తెలిపారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం బొమ్మలాటపల్లిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిన జగనన్న వారి కష్టాలు తీర్చేలా మేనిఫెస్టో రూపొందించారన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో మేనిఫెస్టోలోని 99 శాతం అంశాలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. గ్రామంలో ఏదైన కారణంతో ప్రజలకు సంక్షేమ పథకాలు రాకున్నా వాటిని పరిశీలించమని మండల అధికారులను అక్కడికక్కడే పిలిచి ఆదేశాలు జారీ చేశారు. జెడ్పీటీసీ భాస్కర్, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రామగోపాల్, సర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, పార్వతి, శ్రీనివాసరెడ్డి, యువ నాయకుడు ఆలూరి ఎర్రిస్వామి రెడ్డి, ఐటీ విభాగం స్టేట్ కన్వీనర్ ప్రతాప్, ఎంపీటీసీలు శివారెడ్డి, కాలువ వెంకటలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, అశోక్‌కుమార్, మిద్దె కుళ్లాయప్ప, పూల నారాయణ స్వామి, కుళ్లాయిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, పూల రంగా, కాటమయ్య, నాగరాజు, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు అండగా ఉంటాం



బీడీ కార్మికురాలికి ఇంటి పట్టా అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: బీడీ కార్మికులందరికీ అండగా ఉంటామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం తన నివాసంలో ఎమ్మెల్యే బీడీ కార్మికులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా బీడీ కార్మికులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. బీడీ కార్మికులకు బాసటగా నిలుస్తానని, వారికి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తన వద్దకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జేసీ సోదరులు బీడీ కార్మికుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేవలం వారిని ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నారని గుర్తు చేశారు. కుటుంబ పోషణ ఎలా జరుగుతుందంటూ ఎమ్మెల్యే వారిని ఆరా తీశారు. అనంతరం 87 మంది కార్మికులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ, నాయకులు అంబటి రాఘవరెడ్డి, కొసినేపల్లి నరసింహారెడ్డి, జేసీ వరదయ్య, జబ్బార్, ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహావిష్కరణ కరపత్రాల విడుదల

తాడిపత్రి: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం వాల్మీకి సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహావిష్కరణ కరపత్రాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవిష్కరించారు. పట్టణంలోని యల్లనూరు రోడ్డు సర్కిల్ వద్ద ఈ నెల 20 వాల్మీకీ మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు వాల్మీకి సంక్షేమ సమితి నాయకులు తెలిపారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, వాల్మీకి సంక్షేమ సమితి నాయకులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు



పెద్దపప్పూరు: అంత్యక్రియలు చేస్తున్న మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ సభ్యులు

పెద్దపప్పూరు: మండలకేంద్రంలో శనివారం ఓబులేసు (40) అనే అనాథ అనారోగ్యంతో మృతి చెందాడు. ఏఎస్ఐ మహదేవ్‌కు స్థానికులు సమాచారన్ని అందించగా యాడికి మండల కేంద్రంలోని మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులకు తెలియజేశారు. ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, ధృవ నారాయణ, బండారు బాలకృష్ణ, చింతా నరసింహ, సాయివరపు నాగరాజు, బడిగించల వేణు, కావలి సుధాకర్, కర్లపాటి మహేంద్ర తదితరులు ఓబులేసు మృతదేహానికి సంప్రదాయ పద్ధతితో అంత్యక్రియలు నిర్వహించారు.

గుంతకల్లుటౌన్: పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి ఆనలుగురు సేవా సమితి సభ్యులు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటారు. వన్‌టౌన్ పోలీసుల విజ్ఞప్తి మేరకు శనివారం అనాథ మృతదేహాన్ని పాతగుంతకల్లు హిందూ శ్మశానవాటికలో ఖననం చేశారు. సమితి అధ్యక్షుడు మంజుల వెంకటేష్, శ్రీధర్‌రెడ్డి, రవీంద్ర, ప్రదీప్, రవితేజ, అంజలి, స్నేహలను పోలీసులు అభినందించారు.

జగనన్నతోనే అన్ని వర్గాలకూ న్యాయం

• ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి



హాజరైన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు

గుత్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం అయితేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. గుత్తిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం వై నీడ్స్ జగన్ టు ఏపీ అనే కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలా యాదవ్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. నియోజకవర్గం వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఇంకా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తమకు తెలియజేయాలన్నారు. సంక్షేమం, అభివృద్ధిని తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయాల బయట పార్టీ జెండాలను ఆవిష్కరించాలన్నారు. రాత్రి వేళల్లో గ్రామాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఏఏ సమస్యలున్నాయో తెలుసుకోవాలన్నారు. జగన్, చంద్రబాబు పథకాలపై ప్రజలతో ప్రొగ్రెస్ రిపోర్టు స్వీకరించాలన్నారు. జగన్, చంద్రబాబు మధ్య తేడాను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబు ఎన్ని హామీలు ఇచ్చి ఎన్ని నెరవేర్చారు, జగన్ ఎన్ని హామీలు ఇచ్చి ఎన్నింటిని నెరవేర్చారనే విషయాన్ని ప్రజల నుంచే తెలుసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా నాయకులు బేడల వెంకటరాముడు, రామరంగారెడ్డి, కౌన్సిలర్లు కేవీ రమణ, వాల్మీకి శివ, ఫరూక్, వరదరాజులు, నరేష్, వెంకట సుబ్బయ్య, సీనియర్ నాయకులు మల్లి, భీమలింగ, అంగడి వలి, హరి, వెంకటేష్, శేషు, విశ్వనాథ్‌రెడ్డి, జీవు రమణ, రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యం



మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: జగనన్న సురక్ష ద్వారా పేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం బొమ్మలాటపల్లి సచివాలయంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి అధ్యతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే ముందుగా శిబిరంలో వివిధ విభాగాల వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీలు శివారెడ్డి, కే. వెంకటలక్ష్మి ఉన్నారు.

నార్పల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ముంగిటకే ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం కేసేపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. హెల్ప్ డెస్క్, స్పాట్ సర్వీస్, కేస్ షీట్ సెంటర్, డాక్టర్ అలాట్మెంట్ డెస్క్, ఆరోగ్యశ్రీ రిఫరల్ కౌంటర్, మందుల కౌంటర్‌ను పరిశీలించారు. రోగులకు ఏ రకమైన సేవలు అందిస్తున్నారని స్పెషలిస్ట్ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిలపాలనే జగనన్న పరితపిస్తున్నారన్నారు.రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథ్, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, ఎంపీపీ నాగేశ్వరావు, సర్పంచు రామాంజినమ్మ, ఎంపీటీసీ సావిత్రి, అగ్రి బోర్డు మండలాధ్యక్షుడు లింగారెడ్డి పాల్గొన్నారు.

యల్లనూరు: యల్లనూరు–2 సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మండల స్పెషలాఫీసర్ ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్యులు లోకేష్‌కుమార్, కార్తన, శివసాయి 275 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. సర్పంచు ఓబులమ్మ,ఎంపీటీసీ తిమోతి, తహసీల్దారు సుమతి, ఎంపీడీఓ వీరరాజు పాల్గొన్నారు.

పుట్లూరు: మడుగుపల్లిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు 294 మందికి పరీక్షలు నిర్వహించారు. జెడ్పీటీసీ పిదప సువర్ణ, సర్పంచ్ గుర్రమ్మ పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: నరసాపురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులను పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య) వైద్యులు కళ్యాణ్ కుమార్, ఉషారాణి, తహసీల్దార్ లక్ష్మానాయక్, ఎంపీడీఓ రామకృష్ణ, ఈఓఆర్డీ కమలాబాయి పాల్గొన్నారు.

యాడికి: పుప్పాల గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారులు పరమేశ్వర, దేవరాజన్ 400 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. తహసీల్దార్ అలెగ్జాండర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ జయప్రద పాల్గొన్నారు.

శింగనమల: ఆకులేడు సచివాలయంలో సర్పంచ్ మల్లెల సుభాషిణి అధ్యక్షతన శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షల చేసి మందులు అందించారు. శిబిరాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి పరిశీలించారు. నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, ఎంపీటీసీ మొరార్జీ, మండల కన్వీనర్ పట్నం నగేష్ పాల్గొన్నారు.

పామిడి: జీ కొట్టాల గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్లు మనీషా, కిరణ్మయి, వంశీకృష్ణ, సుధాకర్, అనిల్‌కుమార్ 313 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. ఐసీడీఎస్ సిబ్బంది పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, మండల స్పెషలాఫీసర్ అప్పాజీరావు, ఈఓఆర్డీ బీబీ శశికళ పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: ఊరిచింతల గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. తాహశీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు ఉన్నారు.

గార్లదిన్నె: కమలాపురం గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి,ఎంపీడీఓ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గుత్తి: గుత్తి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ డిల్లీశ్వరి తెలిపారు. ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం సీడీపీఓ విలేకరులతో మాట్లాడారు. కాశాపురంలో అంగన్‌వాడీ కార్యకర్త(జనరల్), గుత్తి ఆర్ఎస్‌లోని ఉజ్జూరప్ప ప్రాంతం అంగన్‌వాడీ కార్యకర్త(బీసీ–డి), గుంతకల్లు స్వీపర్స్ కాలనీ ఆయా(జనరల్), గుంతకల్లు మండలం గొల్లలదొడ్డిలో ఆయా(బీసీ–బీ) పోస్టు ఖాళీగా ఉన్నాయమన్నారు. ఈ నెల 12 లోపు దరకాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా 10వ తరగతి పాసై స్థానికంగా ఉండాలన్నారు.

పుట్లూరు: మండలంలోని జంగంరెడ్డిపేట, గోపురాజుపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు నార్పల సీడీపీఓ భారతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గోపురాజుపల్లి అంగన్‌వాడీ సహాయకురాలిగా ఎస్సీ, జంగంరెడ్డిపేట అంగన్‌వాడీ సహాయకురాలిగా బీసీ–ఎలకు కేటాయించారని పేర్కొన్నారు.

మహిళల భద్రతపై అవగాహన

తాడిపత్రి అర్బన్: స్థానిక జయనగర్‌కాలనీ, పోరాట కాలనీల్లో శనివారం సాయంత్రం అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందులను ఎలా అధిగమించాలో, అధికారుల సాయం ఎలా పొందాలో మహిళలకు వివరించారు. సైబర్ వేధింపుల నుంచి ఎలా రక్షణ పొందాలో తెలియజేశారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉండే శిక్షల గురించి వివరించారు. ఏసమస్య ఎదురైనా డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. వార్డు మహిళా పోలీసులు, వలంటీర్లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

గుంతకల్లుటౌన్: సమాజ హితం కోసం లయన్స్, హార్ట్‌కైండ్ క్లబ్ నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్, కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హార్ట్‌కైండ్ క్లబ్ వారు 76 మంది కార్మికులకు కళ్లద్దాలను ఉచితంగా అందజేశారు. క్యాంప్ చైర్మన్ దినేష్, లయన్స్(హార్ట్‌కైండ్)క్లబ్ అధ్యక్షురాలు కె.జ్యోతి, కార్యదర్శి ఇల్లూరు అరుణ, కోశాధికారి సి.పద్మజ, మెప్మా టీపీఆర్ఓ మోహన్, సీఎంఎం భవానీ కార్మికులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాలో నగదు మాయం

గార్లదిన్నె: పెనకచెర్లకు చెందిన ఓ వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి నగదు మాయమైంది. పోలీసులు తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన వెంకటరాముడు అనే వ్యక్తికి గార్లదిన్నెలో యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకులో ఖాతా ఉందిబ్యాంకు ఖాతా నుంచి రూ.9,800 వేలు నగదు డ్రా చేసినట్లు మొబైల్‌కు మేసేజ్ వచ్చింది. వెంటనే వెంకటరాముడు ఆయా బ్యాంకులకు వెళ్లి విచారణ చేయగా డబ్బు డ్రా చేసినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పెద్దవడుగూరు: ఆత్మహత్యకు యత్నించిన క్రిష్టపాడు వాసి లోకేశ్వరరెడ్డి (31) శనివారం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన లోకేశ్వరరెడ్డి, అన్నలేఖ ప్రేమించుకున్నారు. అన్నలేఖ గత నెల 25 లోకేశ్వరరెడ్డితో కలిసి వెళ్లిపోయి పెళ్లి చేసుకుంది. అన్నలేఖ తలిదండ్రుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రేమికులద్దరినీ ఈనెల 1న పోలీస్‌స్టేషన్‌కు రావాలని కోరారు. పోలీస్‌స్టేషన్‌కు రాక మునుపే ఇద్దరూ పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు ఇద్దరినీ అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శుక్రవారం అన్నలేఖ మృతి చెందగా, శనివారం లోకేశ్వరరెడ్డి మృతి చెందాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.